

మహిళలకు ఉచిత శిక్షణ

మొయినాబాద్ అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : మహిళలకు మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం డీఎం శైలాకుమారి తెలిపారు. చిలుకూరు మహిళా ప్రాంగణ ఆవరణలో రెండేళ్ల పాటు ఉచిత భోజనంతో ఈ శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. టెన్త్ ఆపై చదివిన గ్రామీణ ప్రాంత మహిళలు ఈ నెల 25వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు మహిళా ప్రాంగణంలోని కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.



మంచు కురిసె.. మనసు మురిసె

జిల్లాలో భిన్నమైన వాతావరణం నెలకొంది. ఏ సమయంలో వాన పడుతుందో.. ఎప్పుడు ఎండ కాస్తుందో.. ఏ రోజు మంచు కురుస్తుందో తెలియని పరిస్థితి ఉంది. బుధవారం శంకర్‌పల్లి మండలం పర్వేద గ్రామ పరిధిలో దట్టమైన పొగమంచు కురిసింది. విపరీతంగా కురిసిన మంచుకు దారులు కూడా కనిపించక వాహనదారులు ఇబ్బంది పడ్డారు. లైట్లు వేసుకొని వాహనాలు నడిపారు. మంచు కారణంగా పచ్చని పంట పొలాలు మరింత అందాలను సంతరించుకున్నాయి. చెట్ల ఆకులపై నిలిచిన నీటి బిందువులు ప్రకృతి ప్రేమికులను పరవశించేలా చేశాయి.

- ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్, రంగారెడ్డి జిల్లా



ఈ ఏడాది పత్తి సాగు
1,76,174
ఎకరాలు

గత ఏడాది సాగు
1,27,786
ఎకరాలు

ఈ సారి పెరిగిన సాగు
48,388
ఎకరాలు

ఈ ఏడాది దిగుబడి అంచనా
1,05,000
మెట్రిక్ టన్నులు

గతేడాది సేకరించింది
40,000
మెట్రిక్ టన్నులు



చౌదరిగూడ మండలం తుమ్మలపల్లిలో ఏరివేతకు సిద్ధంగా ఉన్న పత్తి పంట

కొనుగోళ్లకు రెడీ

- 1.05 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణే లక్ష్యం
- ఏర్పాట్లు చేస్తున్న మార్కెటింగ్, వ్యవసాయ అధికారులు
- దీపావళి పండగ తర్వాత కొనుగోళ్లు ప్రారంభం
- రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తేమశాతం
- ఎనిమిది శాతం కంటే తక్కువగా ఉంటేనే మద్దతు ధర

పత్తి కొనేందుకు సీసీఐ ఆధ్వర్యంలో 14 కేంద్రాలు

రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : పత్తి కొనుగోళ్లకు జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తుంది. సీసీఐ ఆధ్వర్యంలో జిల్లాలో 14 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ మేరకు మార్కెటింగ్, వ్యవసాయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీపావళి పండగ తర్వాత సీసీఐ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయి. కేంద్రాల వద్ద రైతుల కోసం అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మార్కెట్‌లో తాగునీటితో పాటు రాత్రి వేళలో బస చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

జిల్లాలో ఈ సారి 1,76,174 ఎకరాల విస్తీర్ణంలో రైతులు పత్తిని సాగు చేశారు. పంట సేకరణకు జిల్లావ్యాప్తంగా 14 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. అత్యధికంగా షాద్‌నగర్‌లోనే 11, ఆమగనల్లులో 3 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. గత ఏడాది 1,27,786 ఎకరాల్లో పత్తి సాగు చేయగా, కొనుగోలు కేంద్రాల్లో 40 వేల మెట్రిక్ టన్నుల పత్తిని సేకరించారు. గత ఏడాది కంటే ఈ సారి సాగు విస్తీర్ణం 48,388 ఎకరాల్లో అధికమైంది. 1.05 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముందస్తుగా పత్తి సాగు చేసిన రైతులు పత్తి తీసేందుకు సిద్ధమవుతున్నారు. కూలీల కొరత రాకుండా ముందుగానే ఇతర మండలం, గ్రామం, జిల్లాల వారిని రప్పిస్తున్నారు.

టోకెన్ విధానంపై కసరత్తు

కొనుగోలు కేంద్రాల వద్ద టోకెన్ విధానం అమలుపై అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా టోకెన్ విధానం అమలు చేయాలా? వద్దా ? అని మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇదే అమలు చేయాల్సి వస్తే ఎన్ని టోకెన్లు ఇవ్వాలి, ఏ నిబంధనలు పాటించాలి, ఒక్కో టోకెన్‌పై ఎన్ని

మిగతా 8వ పేజీలో...

జిల్లాలో నేడు

జోనల్ స్థాయి కబడ్డీ పోటీలు

కడ్తాల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): 68వ ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి కబడ్డీ పోటీలను గురువారం కడ్తాల మండల కేంద్రంలోని పార్ద్యాన్ బట్టర్‌ఫ్లై స్కూల్‌లో నిర్వహించనున్నట్లు జోనల్ కార్యదర్శి భీముడు తెలిపారు. అండర్ -14, 17 బాలుర, బాలికలకు పోటీలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జోనల్ పరిధిలోని కడ్తాల్, ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల మండలాల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నియామకం

బీసీ మహాసభ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా శ్రీనివాస్



నియామక పత్రం అందుకుంటున్న ప్రదీప్

షాద్‌నగర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) తెలంగాణ రాష్ట్ర బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా షాద్‌నగర్ పట్టణానికి చెందిన మాడపాటి ప్రదీప్‌కుమార్ నియమితులయారు. ఈ మేరకు బుధవారం షాద్‌నగర్‌లోని బీసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. నాయకులు కటిక కృష్ణాజీ, శ్రీధర్‌వర్మ, వేణుగోపాల్, యాదయ్య, గుండాల గిరిబాబు, మల్లేష్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఒకరి మృతికి కారణమైన వ్యక్తికి పదేళ్ల జైలు



కావలి శ్రీను

షాద్‌నగర్‌రూరల్, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఆటోను అజాగ్రత్తగా నడిపి వ్యక్తి మృతికి కారణమైన ఆటో డ్రైవర్‌కు న్యాయమూర్తి పదేళ్ల జైలుశిక్ష, జరిమానా విధించినట్లు ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగులపల్లి గ్రామానికి చెందిన బోడంపాటి గోవర్ధన్(50) అక్టోబర్ 10 2021న వ్యక్తిగత పని నిమిత్తం షాద్‌నగర్ వచ్చి తిరిగి వెళ్లేందుకు ఆటో ఎక్కాడు. అప్పటికే మద్యం తాగిఉన్న కావలి శ్రీను వేగంగా, అజాగ్రత్తగా ఆటోను నడపడంతో బోల్తా పడింది. అందులోఉన్న పలువురికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన గోవర్ధన్‌ను శంషాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి బంధువు కృష్ణయ్య గౌడ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నేరం రుజువు కావడంతో ఎల్‌బీ నగర్ అడిషినల్ డిస్ట్రిక్ట్ జడ్జి హరిత నిందితుడికి పదేళ్ల జైలుశిక్ష, రూ.23వేల జరిమానా విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బోరుబండి దందా!

- పాతవాటికి రంగులేసి విదేశాల్లో విక్రయాలు
- అక్రమంగా తరలిస్తూ రూ.కోట్లు స్వాహా
- చాసిస్, ఇంజన్ నంబర్లకు నకిలీ ముద్రలు
- విడి పరికరాలతో ఫిట్టింగ్
- నగరం నుంచి పరిగి మీదుగా ముంబై పోర్టుకు
- అక్కడి నుంచి ఉగాండా, జాంబియాకు తరలింపు
- నెలలో 40 నుంచి 45 వాహనాల అమ్మకాలు!
- గతనెలలో పరిగిలో పట్టుబడిన బోరు డ్రిల్లింగ్ వాహనం
- ముందుకు సాగని పోలీసుల విచారణ

7

పాత వాహనాల (బోరుబండ్లు)కు రంగులేసి, విడిభాగాలను మార్చి అక్రమంగా విదేశాలకు తరలిస్తూ రూ.కోట్లు గడిస్తున్నారు. ఇటీవల వికారాబాద్ జిల్లా పరిగిలో పోలీసుల తనిఖీల్లో సెప్టెంబరు 28న ఓ బోరు డ్రిల్లింగ్ వాహనం పట్టుబడింది. ఎలాంటి పత్రాలూ లేని ఆ వాహనాన్ని జాంబియా దేశానికి తరలిస్తున్నట్లు గుర్తించారు. అయితే ఈ వ్యవహారంపై పోలీసులు విచారణ జరిపి సూత్రధారులు ఎవరో ఇప్పటికీ తేల్చలేకపోయారు. ఆల స్యానికి పోలీసులు, ఆర్టీఏ అధికారులు ఒకరిపై ఒకరు ఆరోపిస్తూ తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.



బకాయిలు వెంటనే విడుదల చేయాలి

పెండింగ్‌లో రూ.8వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్
కలెక్టరేట్ ఎదుట విద్యార్థుల ధర్నా



7

80 వేల మెట్రిక్ టన్నుల సేకరణే లక్ష్యం

ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరగాలి
జిల్లాలో 45 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ వెల్లడి



7

ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి



ధర్నా చేస్తున్న విద్యార్థులు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

చేవెళ్ల, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : చేవెళ్ల మండలంలో ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని విద్యార్థులు ఆందోళనకు దిగారు. బుధవారం చేవెళ్లలో హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారిపై బైఠాయించి ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఉద్యోగులు చేవెళ్లకు రావడానికి సరిపడా ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కళాశాలలు, పాఠశాలల సమయానికి అనుకూలంగా బస్సులు నడిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చరణ్ గౌడ్, సమీర్, చందు, నవీన్, గణేశ్, సాయి, తేజ ఉన్నారు.

కొనసాగుతున్న గ్రూప్-1 పరీక్షలు

మొయినాబాద్ రూరల్, అక్టోబరు 23: నగర శివారు మొయినాబాద్ మండల పరిధిలోని నాలుగు కేంద్రాల్లో గ్రూప్-1 పరీక్ష మూడవ రోజు బుధవారం సజావుగా జరిగింది. అజీజ్ నగర్ చౌరస్తాలోని వీజేఐటీ కళాశాల సెంటర్‌లో 984 అభ్యర్థులకు గాను 590, భాస్కర ఇంజనీరింగ్ కళాశాలలో 816 మందికి గాను 451, కేజీ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 1200 మందికి గాను 717 మంది పరీక్ష రాసినట్లు తహసీల్దార్ గౌతమ్ కుమార్ తెలిపారు. తహసీల్దార్ గౌతమ్ కుమార్, సీఐ పవన్ కుమార్ రెడ్డి పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.




పరీక్షా కేంద్రం వద్ద అధికారులు

గ్రంథాలయం శిథిలం

వానొస్తే తడుస్తున్న పుస్తకాలు
చేవెళ్లలో కొత్త భవన నిర్మాణానికి డిమాండ్

8

GRAND RELEASE TODAY FROM 5pm ONWARDS



3డి తెలుగు వర్షన్

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 5.00,7.00,10.00 | ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 9.15pm
లక్ష్మికళ - మూసాపేట్ 6.30,9.40 | సెవెన్‌షన్ పనస్సైస్ - ఖైరతాబాద్ 6.30,9.30
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 8.30pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.40pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 7.40pm | మూవీటైం - అమీర్‌పేట్ 7.45,10.30
సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.40pm | స్ప్రైమాల్ - సనత్‌నగర్ 7.45pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 7.50pm | షాపర్స్‌స్టాప్ - చింతల్ 6.30,9.30

2డి తెలుగు వర్షన్

గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 6.15,9.30 | విజేత 70ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00

3డి హిందీ వర్షన్

రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15

సుధ - శాలిబండ 6.00,7.00,8.30,9.30,11.00 | మంత్రామాల్ - అత్తాపూర్ 6.00,8.30,11.00
మూవీమ్యాక్స్ - మౌలాలి 8.00pm

3డి ఇంగ్లీష్ వర్షన్

వెంకటరమణ పద్మావతి 70 - కాచిగూడ 6.25,9.15
శ్రీసాయిరాం 70 ఎ/సి - మల్కాజ్‌గిరి 6.30,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 4.45,7.00,9.15,11.30 | అట్రియమ్ - గచ్చిబౌలి 5.30,8.05,10.40 | సినీస్క్వేర్ - ఉప్పల్ 7.50,10.40
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 5.05,5.35,7.45,8.05,8.30,10.25,10.40 | ప్రిజమ్ మాల్ - గచ్చిబౌలి 5.10,7.45,11.20 | రాధిక - కాప్రా 7.45,10.30
సత్యం - అమీర్‌పేట్ 5.10,10.30 | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 5.20,6.00,7.55,8.35,10.30,11.10 | 5.40,8.10,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.50,7.40,10.15 | ఎం.పి మాల్ - కాచిగూడ 5.30,7.05,8.05,9.40 | 5.20,7.50,10.20

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15am | మెట్రో 70 - బహదూర్‌పురా
సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40am
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm
లక్ష్మికళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ప్రిజమ్‌మాల్ - గచ్చిబౌలి | పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మూవీటైమ్ - అమీర్‌పేట
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఏషియన్ రాధిక - కాప్రా | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | జిఎస్ఎమ్ - మలక్‌పేట | శ్రీమయూరి - దిల్‌సుఖ్‌నగర్ | స్ప్రైమాల్ - సనత్‌నగర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | విశ్వాస్ సత్య - కవాడిగూడ | సినీటౌన్ - మియాపూర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
గలేరియా - పంజాగుట్ట | అశోక - కూకట్‌పల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | మూవీమ్యాక్స్ - మౌలాలి
బకాన్ - హైటెక్‌సిటీ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | జిబిఆర్ మాల్ - కూకట్‌పల్లి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఎస్‌2 - వరంగల్ | శ్రీనివాస - కరీంనగర్ | ... - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్ | పివిఎస్ 70 - నల్గొండ
శ్రీదేవి - హన్మకొండ | దీపా - నిజామాబాద్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | అనుపమ - మహబూబ్‌నగర్ | తిరుమల 70 - గజ్వేల్

రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన కానుకగా



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.15,2.45,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

సుదర్శన్ 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 8.00am | సంగీత 70 - ఆర్.సి.పురం 7.45,9.30
సంధ్య 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 7.45,9.15 | శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00,9.00
ఈశ్వర్ 70 - అత్తాపూర్ 9.30pm | శివశక్తి 70 - కాప్రా 9.45pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.00,2.45,5.35,8.20,11.05 | ఎం.పి మాల్ - కాచిగూడ 11.10,2.45,6.20,9.30
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.35,1.30,4.25,7.45 | జిఎస్ఎమ్ - మలక్‌పేట 10.10,1.20,7.30,10.40
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.45,10.45 | విశ్వాస్ సత్య - కవాడిగూడ 12.20,3.30,6.40,9.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05,1.15,7.35,10.45

నేడే బ్రహ్మాండమైన విడుదల



మలయాళం వర్షన్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.30pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.35,10.35
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 5.40,7.35 | సినీ ప్లానెట్ - కొంపల్లి 7.25pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.15,10.45 | ఏషియన్ రాధిక - కాప్రా 10.30pm
ప్రిజమ్ మాల్ - గచ్చిబౌలి 7.45pm | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 4.30,10.30
జిఎస్ఎమ్ - మలక్‌పేట 7.45,10.30 | మూవీమ్యాక్స్ - మౌలాలి 7.15pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15pm | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 7.50,10.50
పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30pm

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.15,6.15
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | లక్ష్మికళ సినీప్రైడ్ - మూసాపేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50am | జె.పి.సినిమాస్ - చందానగర్ 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30pm | శ్రీదేవి మాల్ - హన్మకొండ 10.40am

విజయవంతమైన 13వ రోజు



రేపే బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00 | శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,6.15
ఇంద్ర నాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,6.15 | తారకరామ - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00 | వెంకటేశ్వర 70ఎంఎం ఎ/సి - తూప్రాన్
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 11.00,9.00 | 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.25,3.05,8.15 | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.00,1.10,7.15
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.45,4.40,7.20 | సత్యం - అమీర్‌పేట్ 10.30,7.15
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,8.00 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,7.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.10,10.40 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,7.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 7.55pm | సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,4.35,10.30
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 12.15,8.05 | రాధిక - కాప్రా 10.40,4.25
గలేరియా - పంజాగుట్ట 7.20,10.10 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.20,7.35

సుధ - శాలిబండ 12.00,5.20 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.25,12.40,3.15,8.35

విజయవంతమైన 4వ వారం



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00 | శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30 | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 2.30,6.15,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.45,4.35,7.35,10.45 | పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.15,7.50
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,12.35,4.05,7.15,10.45 | మంత్రామాల్ - అత్తాపూర్ 10.10,4.40
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.10,7.25,11.00 | సుధా - శాలిబండ 4.35pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.30,7.35,11.10 4DX: 4.35PM | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.20,1.20,7.55,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.45pm | సత్యం - అమీర్‌పేట్ 12.45,4.15,7.20,10.15
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.25,4.00,7.35,11.10 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,7.25,10.35
 | సినీ ప్లానెట్ - కొంపల్లి 1.20,4.35,10.40
 | సినీస్క్వేర్ - ఉప్పల్ 1.35,7.25,10.30
 | ఏషియన్ రాధిక - కాప్రా 4.25,10.35

హిందీ వర్షన్

యాకుత్‌మహల్ - యాకుత్‌పుర 12.30,3.30,6.45,9.45

రేపే బ్రహ్మాండమైన విడుదల



విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 | రేపటి నుండి గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 1.45,9.30 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.30,7.40
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30pm | టివోలి - సికింద్రాబాద్ 11.00,7.40

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.30,6.00,8.30 | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.20,8.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.45,7.20 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.15,7.50
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.05,8.00 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00,4.40,10.35
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.30,8.00,11.00 | సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30,10.35
ఆర్.కె. - బంజారాహిల్స్ 1.30pm | సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,7.30,10.40



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15 | విజేత 70ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.15,6.00,9.15 | రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30 | అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.00,3.00,8.00,11.00 తమిళ్: 5.30,10.30 | విశ్వాస్ సత్య - కవాడిగూడ 10.00,4.10,10.40 | సినిమాస్ - బాలానగర్ 10.10,1.30,7.50,11.00
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 10.00,12.55,4.00,7.30 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.10,2.40,6.10 తమిళ్: 9.40pm | సినిమాస్ - చందానగర్ 10.00,1.20,7.30,10.50

బోరుబండి దందా!

పాతవాటికి రంగులేసి విదేశాల్లో విక్రయాలు

- అక్రమంగా తరలిస్తూ రూ.కోట్లు స్వాహా
- చాసిస్, ఇంజన్ నంబర్లకు నకిలీ ముద్రలు
- విడి భాగాలతో ఫిట్టింగ్
- నగరం నుంచి పరిగి మీదుగా ముంబై పోర్టుకు
- అక్కడి నుంచి ఉగాండా, జాంబియాకు తరలింపు
- నెలలో 40 నుంచి 45 వాహనాల అమ్మకాలు!
- గత నెలలో పరిగిలో పట్టుబడిన బోరు డ్రిల్లింగ్ వాహనం
- ముందుకు సాగని పోలీసుల విచారణ



పరిగిలో పట్టుబడిన బోరుబండి

పరిగి, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): బోరు డ్రిల్లింగ్ వాహనాల(బోరుబండి) దందాతో కొందరు పెద్ద మొత్తంలో కూడబెట్టుకుంటున్నారు. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో కాలం చెల్లిన, పాతబడిన వాహనాలకు రంగులు వేసి కొత్తవాటిగా ముస్తాబు చేస్తున్నారు. విడిభాగాలను వేర్వేరు చోట్ల కొనుగోలు చేసి అసెంబ్లీ ఫిట్టింగ్‌తో కొత్త వాటిగా తయారు చేస్తున్నారు. అలా వాహనాన్ని తయారు చేయడానికి రూ.60 నుంచి రూ.75 లక్షల వరకు ఖర్చవుతుందని తెలుస్తోంది. అదే వాహనం కంపెనీ నుంచి రావాలంటే రెండు కోట్లకుపైగా ఖర్చవుతుందని చెబుతున్నారు. తక్కువ ఖర్చుతో తయారీ చేసిన వాహనాలను విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

ముఠాగా ఏర్పడి వాహనాల తయారీ

పటాన్‌చెరు, నల్గొండ, పాలమూరు జిల్లాలకు చెందిన కొందరు ఒక ముఠాగా ఏర్పడి ఈ దందా నడిపిస్తున్నట్లు సమాచారం. పోలీసులకు పట్టుబడిన ఈ వాహనంలో పటాన్‌చెరులోని ఓ పేరున్న కంపెనీలో చాసిస్ నంబరు, ఇంజన్ నంబర్లతో పాటు, ప్రొడక్షన్ కంపెనీల పేరుతో ఫెక్ ముద్రలు వేయిస్తున్నట్లు తెలిసింది. అక్కడ నుంచి నగరంలోని వనస్థలిపురంలో పాత వాహనాలు, విడి భాగాలకు రంగులు వేస్తారు. అలాగే మరికొన్ని అసెంబ్లీ ఫిట్టింగ్‌తో బోరు డ్రిల్లింగ్ వాహనాలను కొత్తగా మారుస్తున్నట్లు సమాచారం. ఇలా తయారు చేసిన వాహనాలను షాద్‌నగర్- పరిగి మీదుగా ముంబయి పోర్టు తరలిస్తున్నారు. అక్కడి నుంచి ఆఫ్రికాలోని జాంబియా, ఉగాండ, తదితర దేశాలకు తరలిస్తున్నారు. ఇలా నెలలో 40 నుంచి 45 వాహనాలను తరలిస్తున్నట్లు సమాచారం.

బోరు డ్రిల్లింగ్ వాహనం కొనాలంటే

కొత్తగా బోరు డ్రిల్లింగ్ వాహనాల తయారు చేయాలంటే తయారీ కంపెనీల నుంచి చెస్సు కొనుగోలు చేసి దానిపై కంప్రెషర్ బిగించాలి. ఆ తర్వాత మరో కంపెనీ ఏజెన్సీతో బాడీ తయారు చేయిస్తారు. ఈ క్రమంలో జీఎస్‌టీ చెల్లించడంతోపాటు, టీఆర్ పొందాల్సి ఉంటుంది. టీఆర్ నంబరు ఆన్‌లైన్‌లో నమోదు కావాల్సి ఉంటుంది. అయితే పట్టుబడిన వాహనాలకు సంబంధించి కంప్రెషర్‌కు సంబంధించిన ఇన్‌వాయిస్ తప్పా, ఏ పత్రాలు లేవు. అన్నీ సక్రమంగా చేస్తే ఒక్కో వాహనానికి విడిభాగాలతో కలిసి మొత్తం రూ.రెండు కోట్ల వరకు ఉంటుంది. మొత్తం ధరపై 18 శాతం జీఎస్టీ అంటే ఒక్కో వాహనానికి రూ.30 నుంచి రూ.36 లక్షల వరకు చెల్లించాల్సి ఉంటుంది. ఇవన్నీ ఏం లేకుండా నిబంధనలకు విరుద్ధంగా బోరు డ్రిల్లింగ్ వాహనాలను దర్జాగా తమకు నచ్చినట్లు తయారు చేసి అక్రమంగా విక్రయిస్తున్నారు. ఒక్కో వాహనం నుంచి కోటికిపైగానే అక్రమంగా లాభాలు గడిస్తున్నారు.

పెద్దల అండదండలతోనే..

రాజకీయ పెద్దల అండదండలతో ఈ బోరు డ్రిల్లింగ్ వాహనాల అక్రమ తరలింపు జరుగుతున్నట్లు తెలుస్తోంది. తక్కువ సమయం, తక్కువ ఖర్చుతో ఏకంగా కోట్లలో లాభాలు ఉండడంతో ఈ దందాకు రాజకీయ పెద్దల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు, రవాణ శాఖ అధికారులపై తీవ్రస్థాయిలో ఒత్తిడిలు ఉన్నందువల్లనే దాగుడు మూతలాడుతున్నారు. మొదట దొరికిన వాహనం గురించి తెల్చకముందే మరో వాహనం పట్టుబడింది. పరిగి పోలీసుల స్వాధీనంలో ప్రస్తుతం రెండు బోరు డ్రిల్లింగ్ వాహనాలు ఉన్నాయి. గతేడాది క్రితం కూడా పరిగిలో ఇలాంటి వాహనాలు పట్టుబడితే రాజకీయ ఒత్తిళ్లతోనే వదిలిపెట్టారాన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలా రెండు వాహనాలు పట్టుబడిన తర్వాత కూడా రాత్రి సమయాల్లో ఇంకా ఇలాంటి వాహనాలను పరిగి మార్గాన తరలిస్తున్నట్లు సమాచారం.

విదేశాలకు తరలింపు ఎందుకంటే..

ఇక్కడ కాలం చెల్లిన, అసెంబ్లీ ఫిట్టింగ్‌లతో తక్కువ ఖర్చుకు తయారు చేస్తున్నారు. తెలంగాణలో కొత్త బోరు డ్రిల్లింగ్ వాహనం కొనాలంటే దాదాపు రూ.2 కోట్ల వరకు ఉంటుంది. ఈ దందా నడిపేవారు కాలం చెల్లిన వాహనాలు, పరికరాలతో రూ.60 నుంచి రూ.75 లక్షలకు కొత్త వాహనాలు సిద్ధం చేస్తున్నారు. ఆఫ్రికా, జాంబియా, ఉగాండా దేశాల్లో బోరు డ్రిల్లింగ్ వాహనాలకు బాగా డిమాండ్ ఉంటుంది. ఆ దేశాల్లో బోరు డ్రిల్లింగ్ వాహనాల తయారీ చాలా తక్కువ. ఒక వేళ తయారీ చేసినా రూ.ఐదు కోట్ల వరకు ఖర్చు అవుతుంది. ఇక్కడ రూ.75 లక్షలకు తయారు చేసిన వాహనాలను ఆయా దేశాల్లో రూ.2.50 కోట్ల నుంచి రూ.మూడు కోట్ల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం.

ఒక ఫీటు డ్రిల్లింగ్‌కు రూ.1,500

అయితే ఆయా దేశాల్లో బోరుబండ్లకు ఇంత డిమాండ్ ఎందుకంటే మన దగ్గర బోరు డ్రిల్లింగ్ ఫీట్‌కు సుమారు రూ.60 నుంచి ప్రారంభవుతుంది. లోతును బట్టి ధర పెంచుతారు. ఆయా దేశాల్లో ఫీటు లోతు డ్రిల్లింగ్‌కు రూ.1500 నుంచి ప్రారంభం అవుతుందట. అందుకే బోరు డ్రిల్లింగ్ వాహనాలకు డిమాండ్ ఉంటుంది. పాతబండ్లను కొత్తగా తయారు చేసిన వాటిని తరలింపనకు రూ.20 నుంచి రూ.30 లక్షల వరకు ఖర్చు చేస్తున్నట్లు తెలిసింది. పోర్టు నుంచి షిప్‌లో ఆయా దేశాలకు తరలించేందుకు రూ.10 నుంచి రూ.15 లక్షలు, నగరం నుంచి పోర్టుకు తరలించేందుకు వివిధ స్థాయిల్లో మరో రూ.10 లక్షలకుపైగా ముడుపులు ఇస్తున్నట్లు సమాచారం. పోర్టు నుంచి షిప్ తరలింపులో వివిధ రకాల నకిలీ పత్రాలతోనే మేనేజ్ చేసి తరలిస్తున్నట్లు తెలుస్తోంది.


జీహెచ్ఎంకు వినతి పత్రాన్ని అందజేస్తున్న తల్లిదండ్రులు

టీచర్ డిప్యూటేషన్‌ను నిలిపివేయండి

జీహెచ్ఎంకు గ్రామస్తుల వినతి

చౌదరిగూడ ,అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఇచ్చిన ఉపాధ్యాయుల డిప్యూటేషన్‌ను నిలిపి వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం జీహెచ్ఎం సునీతకు వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లేడ్ చౌదరిగూడ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న తెలుగు ఉపాధ్యాయురాలు శైలజ సరూర్‌నగర్ మండలం వనస్థలిపురం జెడ్పీహెచ్ఎస్‌కు వెళ్లేందుకు వచ్చిన అక్రమ డిప్యూటేషన్ ఆర్డర్‌ను వెనక్కు తీసుకోవాలని కోరారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు డిప్యూటేషన్‌పై వెళ్తే విద్యార్థులకు నష్టం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ అబ్దుల్ జబ్బార్, మాజీ డిప్యూటీ సర్పంచ్ అనిల్, గ్రామస్తులు ఇస్మాయిల్, నరేందర్, గిరి, శేఖర్, యాదయ్య, రామ్‌లక్ష్మణ్, శివ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్లు సమయ పాలన పాటించాలి

ఆమనగల్లు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు విధిగా సమయ పాలన పాటించాలని ఎంపీడీవో కుసుమ మాధురి కోరారు. మేడిగడ్డ ప్రాథమిక పాఠశాలను బుధవారం సందర్శించారు. ఎంఈవో పాండుతో కలిసి పాఠశాల రికార్డులు, పరిసరాలు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టడం ద్వారా సామర్థ్యాలను తెలుసుకున్నారు. అలాగే మేడిగడ్డ నర్సరీని సందర్శించారు. హరిత హారం లక్ష్యాల పూర్తికి చొరవ తీసుకోవాలని కార్యదర్శికి సూచించారు. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్‌ను పరిశీలించారు. మిషన్ భగీరథ ఏఈ వాగ్దేవి, కార్యదర్శి వెంకటయ్య, నాయకులున్నారు.


ఎరువుల గోదాంను తనిఖీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్

సకాలంలో సొసైటీకి బకాయిలు చెల్లించండి

- డీసీసీబీ చైర్మన్ సత్తయ్య

యాచారం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): సొసైటీలో రుణాలు తీసుకున్న ప్రతీ రైతు విధిగా సకాలంలో బకాయిలు చెల్లిస్తేనే తోటి రైతులకు రుణాలు ఇవ్వడానికి సాధ్యమవుతుందని డీసీసీబీ చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య రైతులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన యాచారం సొసైటీని తనిఖీ చేశారు. ఎరువులు నిల్వచేసిన గోదాంను పరిశీలించి ఏయే రకాల ఎరువులు నిల్వ చేశారని ఆయన సొసైటీ సీఈవో నాగరాజును అడిగి తెలుసుకున్నారు. పాత బకాయిల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆయన సీఈవోను ఆదేశించారు. మండలంలో వాయిదా మీరిన అప్పుల వసూళ్ల కోసం త్వరలో 352 మంది రైతులకు నోటీసులు సిద్ధం చేస్తున్నామని యాచారం సీఈవో నాగరాజు వివరించారు. రైతులను ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని సత్తయ్య వెల్లడించారు. అనంతరం ఆయనను సొసైటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి ఘనంగా సత్కరించారు.

అధ్యాపకురాలు సునీతకు డాక్టరేట్



ఘట్‌కేసర్, అక్టోబరు23 (ఆంధ్రజ్యోతి): పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నల్ల నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఈ.సునీత డాక్టరేట్‌ను సాధించింది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ (ఎఐ) సెన్సార్‌ను ఉపయోగించి ఆహార పదార్థాల నాణ్యతను(ఏఎన్ఎన్) ఆర్టిఫిషియల్ రూరల్ నెట్‌వర్క్ ఆధారిత సమర్థత నిర్ధారణపై ఈఈఈ/ఈసీఈ డాక్టర్ వి.కార్తీకేయన్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనలకు గాను డాక్టర్ ఎంజీఆర్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. డాక్టరేట్‌ను సాధించిన సునీతను కళాశాల డైరెక్టర్ డాక్టర్ సీవీ కృపారెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ రవి బొలిమెర, సహచర అధ్యాపకులు, అభినందించారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాలీ నిర్వహించిన అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 13 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వేధిస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే, బకాయిలు ఒకేసారి విడుదల చేస్తామని 10 నెలలు గడుస్తున్నా ఆ ఊసే లేకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వంశీవర్ధన్ రెడ్డి, అరుణ్, వినోద్, వెంకటేష్, వినోద్, ఆకాష్, శివ, తేజ, నితీష్, శ్రావణి లలిత, బాను, ఉపేందర్, బన్నీ, కార్తీక్, బాను ప్రకాశ్ పాల్గొన్నారు.

80వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణే లక్ష్యం

- అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 80 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నట్లు అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. ధాన్యం కొనుగోలుపై కలెక్టరేట్‌లో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపీఎంఎస్ ట్యాబ్‌పై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ఎలాంటి అవాంతరాలు లేకుండా ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. 2024-25 ఖరీఫ్‌కు సంబంధించి 45 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇందులో పీపీసీఎస్-ఐకేపీ-6, పీఏసీఎస్-30, డీసీఎంఎస్-9 చొప్పున తెరవాలని నిర్ణయించినట్లు చెప్పారు. 50 వేల మెట్రిక్ టన్నులు సన్నరకం, 30 వేల మెట్రిక్ టన్నులు దొడ్డురకం ధాన్యంను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె చెప్పారు. గ్రేడ్-ఎ రకానికి రూ.2,320(క్వింటాల్‌కు), కామన్ రకానికి రూ.2,300 ప్రతి క్వింటాలుకు మద్దతు ధర కల్పించడం జరుగుతుందన్నారు. సన్నరకం ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తామన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

వేర్వేరు రంగు దారాలతో కుట్టాలి

జిల్లాలో సన్నరకం, దొడ్డురకం వరి రకాలను వేర్వేరుగా పీపీసీలు తెరవనున్నట్లు చెప్పారు. 2.5 ఎంఎం కంటే ఎక్కువ పొడవు, వెడల్పు నిష్పత్తిని కొలవడానికి గ్రేయిన్ కాలిపెర్ పరికరాలను ఉపయోగించడం ద్వారా వరి రకాల నాణ్యతను ధ్రువీకరించాలని తెలిపారు. ఏఈవోల నుంచి ధ్రువీకరణ పొందిన తర్వాత ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలన్నారు. ట్యాగ్ చేశాక మిల్లులకు తరలించాలని ఆమె చెప్పారు. మిల్లుకు పంపే ముందు, పీపీసీ ఇన్‌చార్జీలు కొత్త గన్నీ సంచులపై ఎస్ అక్షరాన్ని గుర్తుపెట్టి, సన్నరకానికి రెడ్ కలర్ దారంతో బ్యాగ్‌లను కుట్టడం, సులువుగా గుర్తించడానికి, దొడ్డురకం ధాన్యానికి ఆకుపచ్చ రంగు దారం తప్పనిసరి అని చెప్పారు. 72 గంటల్లోపు ఏదైనా నాణ్యతకు సంబంధింత సమస్యలు తలెత్తితే వాటిని పరిష్కరించాలని చెప్పారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ గోపి కృష్ణ, డీసీఎస్‌వో జి. శ్రీనివాస్, డీఆర్‌డీఏ పీడీ శ్రీలత, డీసీవో సి. సుధాకర్, డీఏవో బి. నర్సింహారావు, డీఎంవో మహ్మద్ రియాజ్, డీఎల్ఎంవో పి.శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్లు, డీటీలు, ఏడీఏలు, ఎంఏవోలు, ఏఈవోలు, ఏపీఎంలు, పీఏసీఎస్, డీసీఎంఎస్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.


సునీల్‌కుమార్ మృతదేహాన్ని ఆసుపత్రికి అందజేస్తున్న కుటుంబ సభ్యులు

ఆస్పత్రికి సామాజికవేత్త మృతదేహం దానం

మొయినాబాద్ అక్టోబర్ 23(ఆంధ్రజ్యోతి): సామాజికవేత్త స్వచ్ఛంద సేవకుడి మృతదేహాన్ని భాస్కర ఆసుపత్రికి దానం చేశారు. హైదరాబాద్ బోరబండకు చెందిన సునీల్‌కుమార్(56) 12 వంసత్సరాలుగా మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో ఓ ఇల్లు కొనుగోలు చేసి అందులో గ్రంథాలయం ఏర్పాటు చేశాడు. విద్యార్థులుకు బుక్స్ అందజేయడం, ఆటల పోటీలు నిర్వహించడం వంటి కార్యక్రమాలతో పాటు గ్రామంలో పలు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించేవాడు. బుధవారం ఆయన ఆకస్మికంగా మృతి చెందాడు అయితే తాను చనిపోయిన తరువాత తన శరీరం ఇతరులకు ఉపయోగపడాలనే ఆలోచనతో తన మరణానంతరం తన మృతదేహాన్ని వైద్యవిద్యార్థులకు అందజేయాలని వీలురాశాడు. దీంతో ఆయన కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ఆయన మృతదేహాన్ని భాస్కర ఆసుపత్రికి వారికి అందజేశారు.

ప్రతిపాదనల్లోనే ఏసీపీ కార్యాలయం

- డీజీపీ హామీ ఇచ్చినా అమలు కాని వైనం
- ఎమ్మెల్యే కసిరెడ్డి, ఎంపీ మల్లు రవిపై ఒత్తిడి



ఆమనగల్లు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పట్టణంలో ఏసీపీ కార్యాలయం ఏర్పాటు ప్రతిపాదనలకే పరిమితమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏసీపీ కార్యాలయం ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. కడ్తాల మండల కేంద్రంలో నూతన పోలీసు స్టేషన్ భవనం ప్రారంభం సందర్భంగా అప్పటి హోంమంత్రి మహమూద్ అలీ, అప్పటి డీజీపీ అంజన్‌కుమార్ యాదవ్ రెండు మూడు రోజుల్లో కార్యాలయం ప్రారంభిస్తామని తెలిపారు. కొద్దిరోజులకే అసెంబ్లీ ఎన్నికలు రావడం, ప్రభుత్వం, డీజీపీ మారడంతో కార్యాలయ ఏర్పాటు మరుగున పడింది. ఆమనగల్లు, తలకొండపల్లి , కడ్తాల, మాడ్గుల మండలాలను కలిపి ఆమనగల్లులో ఏసీపీ కార్యాలయం ఏర్పాటుకు పోలీసులు ప్రతిపాదించారు. ప్రస్తుతం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి, రాచకొండ కమిషనరేట్ పరిధిలో మాడ్గుల పోలీసు స్టేషన్లు కొనసాగుతున్నాయి. మాడ్గుల పోలీసు స్టేషన్‌ను సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోకి మార్చి నాలుగు పోలీసు స్టేషన్లతో కలిపి ఏసీపీ కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదించారు.

పెరుగుతున్న డిమాండ్

కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోకి వచ్చే నాలుగు మండలాలకు గాను ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి పోలీసు స్టేషన్లు షాద్‌నగర్ ఏసీపీ పరిధిలో, మాడ్గుల ఇబ్రహీంపట్నం ఏసీపీ పరిధిలో కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పాలనా పరంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కేసుల సందర్భాలలో కమిషనరేట్లు వేర్వేరుగా ఉండడంతో ప్రజాప్రతినిధులకు కూడాఇబ్బందిగా మారింది. ఈనేపథ్యంలో నాలుగు పోలీసు స్టేషన్లను ఒకే కమీషనరేట్ పరిధిలోకి తీసుకువచ్చి ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేయాలని చాలా కాలంగా ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో పోలీసు శాఖ పరంగా ఆదిశగా గత ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ఈ మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఎంపీ మల్లు రవిలపై ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు ఒత్తిడి తెస్తున్నారు. ఇటీవల పలువురు నాయకులు వారిని కలిసి ఏసీపీ కార్యాలయం ఏర్పాటు గూర్చి వినతి పత్రం అందజేశారు. అయినా స్పందన లేదు. ఈ ప్రాంతం సమీపంలోని ముచ్చర్ల వద్ద పోర్త్ సిటీ ఏర్పాటు నేపథ్యంలో ఆమనగల్లులో ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేయించాలని సీఎం రేవంత్ రెడ్డిని స్థానికులు కోరుతున్నారు.

పంచాయతీలకు రూ.14.58కోట్లు

ఉమ్మడి జిల్లా గ్రామాలకు నిధులు విడుదల

- వికారాబాద్ జిల్లాకు రూ. 5.58 కోట్లు
- రంగారెడ్డి జిల్లాకు రూ. 7.48 కోట్లు
- మేడ్చల్ జిల్లాకు రూ. 1.51 కోట్లు
- పెండింగ్ వేతనాలు, ఈఎంఐల చెల్లింపులకు అవకాశం

వికారాబాద్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి ప్రతినిధి):నిధుల లేమితో పంచాయతీ పాలన అస్తవ్యస్తంగా మారిన విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఎట్టకేలకు పంచాయతీలకు నిధులు విడుదల చేసింది. కనీస నిర్వహణ ఇబ్బందికరంగా మారిన జీపీలకు నిధులు విడుదల చేసింది. పంచాయతీ కార్మికులకు నెలనెలా వేతనం, ట్రాక్టర్ ఈఎంఐ కూడా చెల్లించలేని విధంగా పరిస్థితి మారిన విషయం తెలిసిందే. పారిశుధ్యం పనులు కూడా సక్రమంగా నిర్వహించలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పంచాయతీలకు రూ.14,58,64,610 నిధులు కేటాయించింది. వికారాబాద్ జిల్లాకు రూ.5,58,22,151, రంగారెడ్డి జిల్లాకు రూ.7,48,71,850, మేడ్చల్ జిల్లాకు రూ.1,51,70,609 చొప్పున విడుదల చేసింది.



నిలిచిన అభివృద్ధి పనులు

విడుదల చేసిన నిధులను గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించడానికి, ట్రాక్టర్ల నెల వాయిదాలు, స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి వినియోగించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. పంచాయతీల పాలకవర్గాల పదవీ కాలం ముగిసిన గత ఫిబ్రవరి నుంచి ఆలనాపాలనా కరువైన విషయం తెలిసిందే. కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘాల నిధులు నిలిచిపోయినప్పటి నుంచి అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. సర్పంచులు లేకపోవడంతో నిర్వహణ భారమంతా పంచాయతీ కార్యదర్శులపై పడింది. ఆదాయ వనరులు ఉన్న పంచాయతీల్లో పాలన సజావుగా కొనసాగుతూ రాగా, మిగతా పంచాయతీల్లో మాత్రం కార్యదర్శులకు తలకు మించిన భారంగా పరిణమించింది.


క్రీడల ప్రారంభోత్సవంలో మద్దిలేటి, ఉపాధ్యాయులు, విద్యార్థులు

చదువులతో పాటు క్రీడల్లో రాణించాలి

ఎంజేపీటీ బీసీ గురుకుల విద్యాలయాల జాయింట్ సెక్రటరీ మద్దిలేటి

ఇబ్రహీంపట్నం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంజేపీటీబీసీ గురుకుల విద్యాలయాల జాయింట్ సెక్రటరీ మద్దిలేటి సూచించారు. ఇబ్రహీంపట్నం మండలం చెర్లపటేల్‌గూడ ఎంజేపీటీ బీసీ రెసిడెన్షియల్ ఖైరతాబాద్, చంద్రాయణగుట్ట విద్యాలయాల ప్రాంగణంలో బాలికల హైదరాబాద్ జిల్లా స్థాయి క్రీడలు (స్పోర్ట్స్ మీట్) ప్రారంభమయ్యాయి. అండర్-17 క్రీడలు ఈ నెల 25 వరకు, అండర్-14, అండర్- 19 పోటీలు 27 నుండి 29 వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ క్రీడలు మానసిక స్థైర్యం, ఏకాగ్రతను పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములను స్పోర్టివ్‌గా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంజేపీటీ బీసీ రెసిడెన్షియల్ ఏజీవో లక్ష్మయ్య, జిల్లా బీసీ సంక్షేమాధికారి అశన్న, ఎంజేపీటీ బీసీ రెసిడెన్షియల్ హైదరాబాద్ రీజనల్ కో ఆర్డినేటర్ టి.ఆదిత్యవర్మ, జిల్లా కో ఆర్డినేటర్ కె.వెంకట్రావు, ఎంజేపీటీ బీసీ రెసిడెన్షియల్ ఖైరతాబాద్, చంద్రాన్‌గుట్టల ప్రిన్సిపాల్స్ కె.శ్రీలత, బి.శిరీష తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదు చేస్తున్న సభ్యులు

ప్రభుత్వ స్థలం కబ్జాదారులపై ఏసీపీకి ఫిర్యాదు

కందుకూరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని బాచుపల్లిలో అంబేడ్కర్ భవనానికి కేటాయించిన స్థలాన్ని కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంతరెడ్డికి బుధవారం ఫిర్యాదు చేశారు. సంఘం అధ్యక్షుడు కె.శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడు ధనవంత్రిల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చిన బాచుపల్లి పరిధిలోని సర్వేనెంబర్ 287లో 2007లో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి 800 గజాల స్థలాన్ని కేటాయించి భవనం నిర్మానానికి 2021లో రూ.10లక్షల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. కానీ, తమ గ్రామానికి చెందిన కొందరు ఆ స్థలాన్ని కబ్జాచేసి ఇళ్ల నిర్మించుకుంటున్నట్లు చెప్పారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం.. శిథిలం

- వానొస్తే తడుస్తున్న పుస్తకాలు
- పాఠకులకు కనీస వసతులు కరువు
- పట్టించుకోని ఉన్నతాధికారులు, పాలకులు
- చేవెళ్లలో కొత్త భవన నిర్మాణానికి డిమాండ్

చేవెళ్ల, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): జ్ఞానాన్ని అందించే గ్రంథాలయం శిథిలావస్థకు చేరడంతో పాఠకులు అవస్థలు పడుతున్నారు. ఏళ్ల తరబడి ఇలాగే ఉంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఆహ్లాదకర వాతావరణం లేకుండా.. అరకొర సౌకర్యాల మధ్య చేవెళ్ల మండల కేంద్రంలోని గ్రంథాలయ నిర్వహణ కొనసాగుతోంది. ఇంతటి దుర్భర పరిస్థితులు నెలకొన్నా ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టించుకోని పరిస్థితి నెలకొంది. భవనానికి సరిపడా ఖాళీస్థలం ఉన్నా నిర్మాణానికి నోచుకోవడం లేదు. ఇది వరకు పదేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం భవనం నిర్మాణం కోసం రూ.5 లక్షల వరకు మంజూరు చేసింది. అయినా భవనం నిర్మించేందుకు కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడంతో నిధులు వాపస్ వెళ్లిపోయాయి. ఇప్పటికైనా ఉన్నతాస్థాయి అధికారులు, పాలకులు స్పందించి గ్రంథాలయ భవన నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పాఠకులు కోరుతున్నారు.



చేవెళ్ల మండల కేంద్రంలోని గ్రంథాలయం

తడిసిపోతున్న పుస్తకాలు

పాత భవనం కావడంతో వర్షం వస్తే విలువైన పుస్తకాలన్నీ తడిసిపోతున్నాయి. ఒక గదిలోని ర్యాకుల్లో పుస్తకాలు, మిగిలిన చిన్న గదిలో పాఠకులు కూర్చుంటున్నారు. పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుంతోందనని పాఠకులు భయాందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి నూతన భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలి. విజ్ఞాన భాండాగారాలుగా పిలుచుకునే గ్రంథాలయంలో నిత్యం అందుబాటులో ఉండాల్సిన గ్రంథపాలకుడి పోస్టు గత కొంతకాలంగా ఖాళీగా ఉంది. దీంతో కేవలం అటెండర్‌తోనే నిర్వహణ కొనసాగిస్తున్నట్లు పాఠకులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో లైబ్రేరియన్ పోస్టును సైతం భర్తీ చేయాలని స్థానిక పాఠకులు డిమాండ్ చేస్తున్నారు.

కనీస సౌకర్యాలు లేవు



ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గ్రంథాలయ భవనానికి నిధులు మంజూరు చేయకపోవడం దారుణం. వర్షం వస్తే కూర్చోవడానికి కూడా ఉండదు. పుస్తకాలన్నీ తడిసిపోయి చదవడానికి పనికిరాకుండా పోతున్నాయి. పాఠకులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదు. ప్రభుత్వం తక్షణమే లైబ్రేరియన్ పోస్టును భర్తీ చేయాలి

-వై. కృష్ణ, పాఠకుడు, చేవెళ్ల



కల్యాణలక్ష్మి చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో సబితాఇంద్రారెడ్డి

ఫార్మాసిటీ భూములను వెనక్కి ఇచ్చేయాలి

కందుకూరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర పన్ని తీసుకున్న ఫార్మసిటీ భూములను అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి ఇచ్చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిందని.. నేడు ఆ భూములను రైతులకు తిరిగి ఇచ్చేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 64మందికి మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను మండల పరిషత్ సమావేశ మందిరంలో అందజేశారు. సబిత మాట్లాడుతూ కల్యాణలక్ష్మి పథకం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చినా ఆచరణలో పెట్టలేదన్నారు. కౌలు రైతులు, కూలీలను సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కందుకూరు, యాచారం మండలాల్లో సేకరించిన ఫార్మా భూములను తిరిగి రైతులకు ఇస్తామని కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్యాక్స్ చైర్మన్ చంద్రశేఖర్, డైరెక్టర్లు శేఖర్‌రెడ్డి, ఆనంద్, తహసీల్దార్ కె.గోపాల్, ఎండీవో సరిత, ఏఎంసీ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, సురేష్, ఇందిర, కాకి రాములు, లలితకుమార్, మాజీ సర్పంచ్‌లు రామకృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, కాకి ఇందిర, భూపాల్‌రెడ్డి, జంగయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'హైటెన్షన్' లైన్ అలైన్‌మెంట్ మార్చాలి

కడ్తాల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): సాగు చేసుకుంటున్న పంట పొలాల మీదుగా హైటెన్షన్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయకుండా చూడాలని కడ్తాల గ్రామ పంచాయతీ రైతులు కలెక్టర్ శశాంకను కోరారు. హైటెన్షన్ పోల్స్ వేయడానికి చేపడుతున్న అలైన్‌మెంట్‌ను వెంటనే మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌లు రామకృష్ణ, జంగారెడ్డిల ఆధ్వర్యంలో రైతులు కలెక్టరేట్‌లో శశాంకను కలిసి వినతిపత్రం అందజేశారు. పంట పొలాల మీదుగా హై టెన్షన్ విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేయకుండ చూడాలని కోరారు. మండల కేంద్రానికి 300 మీటర్ల దూరంలోనే వందల మంది రైతుల పొలాలున్నాయని తెలిపారు. గ్రామానికి 5కిలోమీటర్ల దూరంలో లైన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణలు తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బిచ్యానాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ ఉప సర్పంచ్‌లు రాములు, అంజయ్య, వంశీ, యాదయ్యగౌడ్, బీచ్యనాయక్, మల్లికార్జున్ రెడ్డి, బోసు రవి, గణేశ్, రాములు, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న శ్రీనివాస్ రెడ్డి, నాయకులు

పేదరిక నిర్మూలనకు పెద్దపీట

ఆమనగల్లు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, కుల వృత్తుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన పలువురు నాయకులు బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎగిరిశెట్టి సత్యంలతో ఎమ్మెల్యేను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఆమనగల్లు గుర్రంగుట్ట కాలనీలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని పూసల సంఘం జిల్లా నాయకుడు వస్పులేటి సత్యం ఆధ్వర్యంలో సంఘం నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వగా.. ఎమ్మెల్యే వెంటనే ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.5లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ దశలవారిగా అన్ని సామాజిక వర్గాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి, ఆధునీకరణకు రూ.300 కోట్లు సీఎం మంజూరు చేశారని ఎమ్మెల్యే కసిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వస్పుల జంగయ్య, సత్యం, నూతనగంటి వెంకటేశ్, మోహన్, నరేందర్, మహేశ్ పాల్గొన్నారు.



ప్రొసీడింగ్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

మాజీ సర్పంచ్ కు ఎమ్మెల్యే పరామర్శ

అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న తిమ్మినోనిపల్లి మాజీసర్పంచ్ రామచంద్రారెడ్డి ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడిగా గోవర్దన్‌రెడ్డి



శంకర్‌పల్లి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ శంకర్‌పల్లి మండలాధ్యక్షుడిగా ప్రొద్దటూరు గ్రామానికి చెందిన గండిచెర్ల గోవర్దన్‌రెడ్డి ఎంపిక య్యారు. ఈమేరకు బీఆర్ఎస్ మండల నాయకులు బుధవారం మాజీ మంత్రి సబి తారెడ్డిని ఆమె నివాసంలో కలిసిన అనంతరం శంకర్‌పల్లిలో ఆయన్ను పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గోవర్దన్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శాయిశక్తులా కృషి చేస్తానని తెలిపారు. నాయకులు, కార్యకర్తలను ఒక్కతాటిపైకి తెచ్చి మండలంలో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతానని ఆయన చెప్పారు. తనపై నమ్మకముంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న మండల నాయకులు, పెద్దలతో పాటు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన చెప్పారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చండి

షాద్‌నగర్ అర్బన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): బీసీ డీలో ఉన్న ముదిరాజ్ కులస్తులను బీసీ-ఏలో చేర్చాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అందె బాబయ్య కోరారు. ఈమేరకు బుధవారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చెప్పొరి శంకర్ ముదిరాజ్‌తో కలిసి బీసీ కమిషన్‌కు వినతి పత్రాన్ని ఇచ్చినట్టు బాబయ్య తెలిపారు. కుల వృత్తులనే నమ్ముకుని జీవనం గడుపుతున్న ముదిరాజ్‌లు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారని, ముదిరాజ్‌లను బీసీఏలో చేరిస్తేనే రిజర్వేషన్ ఫలాలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీమేరకు ముదిరాజ్‌లను బీసీఏ గ్రూపులో చేర్చి, ఆర్థికంగా ఎదగడానికి సహకారం అందించాలని కోరినట్లు బాబయ్య తెలిపారు.

బీజేపీ సర్కార్‌తోనే అభివృద్ధి

చేవెళ్ల, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): బీజేపీ సర్కార్‌తోనే దేశం అభివృద్ధిలో ముందుకు సాగుతోందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని రేగడిఘనాపూర్, ఖానాపూర్ గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో కలిసి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చేవెళ్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో బీజేపీని బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని సభ్యత్వాన్ని గతంలో కంటే రెట్టింపుగా చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులుగౌడ్, బీజేపీ జిల్లా యూత్ నాయకుడు వైభవ్‌రెడ్డి, మండలాధ్యక్షుడు పాండురంగారెడ్డి, ఉపాధ్యక్షుడు గౌండ్ల కృష్ణగౌడ్, ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, సీనియర్ నాయకులు దేవుని శర్వలింగం, శంకర్, కటికే శ్రీరాం, ఇంద్రాసేనారెడ్డి, కుమ్మరి కృష్ణ తదితరులున్నారు.



చేవెళ్ల : మాట్లాడుతున్న కేఎస్ రత్నం

కేంద్ర పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కొత్తూర్, అక్టోబరు 23 : (ఆంధ్రజ్యోతి): నిరుపేదలు కేంద్ర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు అందె బాబయ్య తెలిపారు. మండల పరిధిలోని తీగాపూర్‌లో గ్రామాధ్యక్షుడు కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బాబయ్య హాజరై సభ్యత్వాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ మోదీతోనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. బీజేపీ సభ్యత్వానికి ప్రజల నుంచి మంచి స్పందన ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మంగలి రమేష్, నాయకులు బావండ్ల మాణిక్యం, గణేష్, మహేందర్‌రెడ్డి, శ్రీశైలం, శివలింగం, గోవర్దన్, లక్ష్మణ్, మహేందర్, రవి, సాయికిరణ్, మధు తదితరులు పాల్గొన్నారు.



కొత్తూర్ : తీగాపూర్‌లో సభ్యత్వాలు అందజేస్తున్న అందె బాబయ్య

'ప్రహరీ నిర్మాణాన్ని నిలిపివేయాలి'

శంకర్‌పల్లి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్‌లో గల తమ ప్లాట్ల చుట్టూ అనుమతి లేకుండా నిర్మిస్తున్న ప్రహరీని నిలిపివేయాలని ప్లాట్ల యజమానులు బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. 1990లో బుల్కాపూర్‌లోని సర్వేనెంబర్లు 80, 81, 85లలో పంచాయతీ లేఅవుట్‌లోని ప్లాట్లను కొనుగోలు చేశామని, రెవెన్యూ రికార్డులలో ప్లాట్లుగా నమోదు చేయనందున రైతులు తిరిగి పాసుపుస్తకాలు పొంది మరలా భూమిని అమ్మివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు చేసినవారు ప్లాట్ల చుట్టూ ప్రహరీని నిర్మిస్తున్నారని తెలిపారు. గతంలో సైతం ఫిర్యాదు చేశామని, ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్లాట్ల యజమానులు శ్రీకాంత్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, వీరేందర్, రంగస్వామి, సత్యనారాయణ, నాగభూషణచారి, నర్సయ్య, వెంకటేషంలు ఫిర్యాదులో కోరారు. ఈవిషయమై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా బుల్కాపూర్‌లోని సదరు సర్వే నెంబర్లలో మున్సిపాలిటీ రికార్డుల ప్రకారం అనుమతించిన లేఅవుట్ లేదని, రెవెన్యూ రికార్డులలో వివరాలు మార్చకపోవడం తన పరిధి కాదని అన్నారు.

తప్పిపోయిన విద్యార్థి.. తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

ఇబ్రహీంపట్నం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుంచి రెండ్రోజుల క్రితం చెప్పాపెట్టకుండా వెళ్లిపోయిన విద్యార్థి నితిన్ బుధవారం నగరంలోని హబ్సిగూడ వద్ద దొరికాడు. దాంతో ఉప్పల్ పోలీసులు అతన్ని చేరదీసి ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు. యాచారం మండలం మేడిపల్లికి చెందిన గడ్డం యాదమ్మ, మల్లేష్‌ల కుమారుడు నితిన్(14) ఇబ్రహీంపట్నం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతూ ఇక్కడే హాస్టల్లో ఉంటున్నాడు. సోమవారం సాయంత్రం పాఠశాల నుంచి చెప్పాపెట్టకుండా వెళ్లిపోయాడు. విషయం తెలిసి ప్రిన్సిపాల్ తల్లిదండ్రులను ఫోన్‌లో సంప్రదించగా.. ఇంటికి రాలేదని సమాధానమిచ్చారు. దాంతో మంగళవారం ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు ఇతర పోలీస్ స్టేషన్లకు సమాచారమిచ్చారు. హబ్సిగూడ బస్టాండ్ వద్ద నితిన్‌ను గుర్తించిన ఉప్పల్ పోలీసులు బుధవారం ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించగా తల్లిదండ్రులకు అప్పగించారు. విద్యార్థి నితిన్ ఎందుకు పారిపోయాడనేది తెలియాల్సి ఉంది.

కాల్షియంతో ఎముకలకు ఆరోగ్యం

కేశంపేట, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ఎముకల ఆరోగ్యానికి కాల్షియం ఎంతో అవసరమని, చిన్నారుల్లో ఎదుగుదల ఉంటుందని జిమ్స్ వైద్యురాలు రమ్యకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని సంగెంలో బుధవారం జిమ్స్ హోమియోపతిక్ మెడికల్ కాలేజీ, ఆసుపత్రి, ఐసీడీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో పిల్లల ఎముకలు, కీళ్ళ ఆరోగ్యం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ రమ్యకృష్ణ మాట్లాడుతూ చిన్నారుల ఎముకల ఆరోగ్యానికి ప్రోటీన్లతో కూడిన పాలు, గుడ్లు, ఆకుకూరలు, డ్రైఫ్రూట్స్ తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని సూచించారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

తలకొండపల్లి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే ఉన్నత లక్ష్యాల సాధనకు పట్టుదల, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, కో-ఆర్డినేటర్ కసిరెడ్డి రాంరెడ్డి, జిల్లా చైర్మన్లు ఎం.చంద్రశేఖర్, మిట్టపల్లి అంజయ్యలు అన్నారు. చుక్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో లయన్స్‌క్లబ్ జిల్లా కో-ఆర్డినేటర్ భిక్షపతి, సభ్యుడు రామ్మోహన్‌లు తమ తల్లిదండ్రులు వీరబొమ్మ నారాయణలింగమ్మల జ్ఞాపకార్థం వాటర్ ట్యాంక్‌ను సమకూర్చారు. బుధవారం హెచ్ఎం పాండు, ఉపాధ్యాయులకు జిల్లా చైర్మన్‌లతో కలిసి లక్ష్మారెడ్డి అందజేశారు. ఇటీవల తలకొండపల్లి ఉన్నత పాఠశాలలో వసతుల కల్పనకు రూ.50 వేలు అందజేసిన లయన్స్‌క్లబ్ సభ్యుడు మోహన్ రెడ్డిని అభినందించి సత్కరించారు.

పాఠశాలకు ఫర్నీచర్ వితరణ



ఫర్నీచర్‌ను అందజేస్తున్న విజయ్‌కుమార్

షాద్‌నగర్ అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద ఉన్నత పాఠశాలకు ఎమ్మె ల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ఫర్నీచర్ బహూకరించారు. 15 టేబుళ్ళు, 30 కుర్చీలను కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుడు విజయ్‌కుమార్ హెచ్ఎం రమేష్‌బాబుకు బుధవారం అందజేశారు. నాయకులు కె.రాజు, మాలిక్, రావూఫ్, రాయికల్ సురేందర్, ఆర్.మల్లేష్, వెంకటేష్, టి.అమృత్‌సాగర్, తదితరులున్నారు.

పత్తి కొనుగోళ్లకు రెడీ

(5వ పేజీ తరువాయి)

క్వింటాళ్లను విక్రయించవచ్చు అనే అంశాలపై మల్లగుల్లాలు పడుతున్నారు. అదేవిధంగా టోకెన్ల కోసం రైతులు ముందస్తుగా కేంద్రాలకు రావాలా? అయా మండల వ్యవసాయాధికారుల వద్ద తీసుకోవాలా? తదితర వాటిపై సమీక్షిస్తున్నారు.

నాణ్యత ఉంటేనే మద్దతు ధర

పత్తి పంటకు మద్దతు ధర పొందాలంటే నాణ్యత ప్రమాణాలు పాటించాలనే నిబంధన రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. పత్తి పంటకు మద్దతు ధర రూ.7,521 (లాంగ్ స్టేపుల్), రూ.7,121 (మీడియం స్టేపుల్)గా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. తేమశాతం 8 కంటే తక్కువగా ఉంటేనే మద్దతు ధర ఇస్తామని సీసీఐ అధికారులు తెలిపారు. అంతకంటే ఎక్కువగా ఉంటే ప్రతీ ఒక శాతానికి రూ. 58.25 చొప్పున ధర తగ్గుతుందని పేర్కొంటున్నారు. తేమశాతం 12 కంటే ఎక్కువగా ఉన్న పత్తిని కొనుగోలు చేసే అవకాశం ఉండదంటున్నారు. అయితే ప్రస్తుతం వాతారణంలో మార్పులతో తేమశాతం 16 నుంచి 25 వరకూ వచ్చే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. తేమ శాతం నిబంధన కారణంగా తక్కువ ధర వచ్చి రైతులు నష్టపోయే అవకాశం ఉంది. తేమశాతం పాటించకుండా పత్తి రంగు, నాణ్యతా, శుభ్రత ప్రమాణాల ద్వారానే ధర కేటాయించాలని రైతులు కోరుతున్నారు.

తేమ శాతం ప్రకారం మద్ధతు ధర ఇలా..

తేమ శాతం	పింజ పొడవు బిబి 29.5-30.5(ఎంఎం)	పింజ పొడవు బిబి ఎస్పీఎల్ 29.01-29.49(ఎంఎం)	పింజ పొడవు ఎంఈసీహెచ్ 27.5-28.5 (ఎంఎం)
8	7521.00	7471.00	7421.00
9	7445.79	7396.29	7346.79
10	7370.58	7321.58	7272.58
11	7295.37	7246.87	7198.37
12	7220.16	7172.16	7124.16

సీసీఐకి పత్తి అమ్మే రైతుల కోసం..

- **సీసీఐ తేమ శాతం 8-12 శాతం తేమ ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తారు. తేమ శాతం 12 శాతం కంటే ఎక్కువ ఉన్న పత్తిని సీసీఐ కొనుగోలు చేయరు.**
- నాణ్యత లేని, రంగు మారిన, వర్షానికి తడిసిన పత్తిని సీసీఐ కొనుగోలు చేయదు.
- మైక్రోనీర్ విలువ పరిధి బీబీ వెరైటీకి 3.5-4.3 బీబీ ఎస్పీఎల్ 3.6-4.8 ఎంఈసీహెచ్ వెరైటీకి-3.5-4.7 పరిధి కంటే ఎక్కువ, తక్కువ ఉంటే 0.2 విలువకు ప్రతీ క్వింటాకు రూ.25 తగ్గిస్తారు.
- రైతులు తమ పత్తిని లూజు రూపంలో మాత్రమే తీసుకురావాలి.
- పత్తి రైతులందరూ సంబంధిత ఏపీఎంసీలో ఆన్‌లైన్ ఆధార్ ప్రమాణీకరణ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలి.
- రాష్ట్ర ప్రభుత్వం వారిచే ఆధార్ ప్రమాణీకరణ, రిజిస్ట్రేషన్ పూర్తి చేయబడిన పత్తి రైతుల వద్ద మాత్రమే సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తారు.
- పత్తి కొనుగోలు డబ్బులు ఎబీపీఎస్/ఏఎఫ్ఎంఎస్ ద్వారా ఆధార్ లింక్ చేయబడిన బ్యాంకు ఖాతాలోకి మాత్రమే జమ చేస్తుంది. ఇది ఆన్‌లైన్ ఇ-పేమెంట్ సిస్టమ్ ఉంటుంది. పత్తి రైతులందరూ తమ బ్యాంకు ఖాతాను ఆధార్‌తో లింకు, కేవైసీ చేసుకోవాలి.

దీపావళి తర్వాత కేంద్రాలను ప్రారంభిస్తాం



జిల్లాలో 14 పత్తి కొనుగోలు కేంద్రాలను దీపావళి తర్వాత ప్రారంభిస్తాం. అప్పట్లోగా దళారులకు పంటను విక్రయించి నష్టపోవద్దు. సీసీఐ కేంద్రాల్లో పత్తి నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉంటే మద్దతు ధర ఇస్తారు. ఇంటి వద్దనే పంటను ఆరబెట్టుకుని తీసుకురావాలి. రైతు వెంట ఆధార్‌కార్డు, పట్టాపాస్ పుస్తకం, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా తెచ్చుకోవాలి.

- మహమ్మద్ రియాజ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి

తేమ కొర్రీలు పెట్టొద్దు



ఐదెకరాల్లో పత్తి వేశాను. పంట చేతికొచ్చింది. వర్షాలతో పంట చేనులో నీరు నిలిచింది. ఇప్పుడు పత్తి తీసేందుకు రాదు. పొలంలో నీరు ఆరాక పత్తి తీయిస్త. వారం నుంచి మంచు ఎక్కువగా కురుస్తుంది. దీనివల్ల తేమ శాతం పెరిగేందుకు అవకాశం ఉంది. తేమ కొర్రీలు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి.

- మాధవరెడ్డి, ఎలక్కగూడ గ్రామం, చౌదరిగూడ మండలం

ప్రతీ ఒక్కరు స్వచ్ఛతా హీ సేవలో పాల్గొనాలి



మహేశ్వరం : ప్లాస్టిక్‌ను సేకరిస్తున్న విద్యార్థులు

కందుకూరు/మహేశ్వరం/కడ్తాల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రతీఒక్కరు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో పాల్గొనాలని ఎండీవో సరిత కోరారు. బుధవారం ప్లాస్టిక్ వేస్ట్‌పై జిల్లా స్పోర్ట్స్ యూత్ ఆఫీసర్ ఐజయ్య ఆధ్వర్యంలో కందుకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులచే పలు కాలనీల్లో ప్లాస్టిక్, చెత్తను సేకరించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యదర్శి ఉమాదేవి, ప్రిన్సిపాల్, లెక్చరర్లు పాల్గొన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఐజయ్య అన్నారు. నెహ్రూయువకేంద్రం ఆధ్వర్యంలో మహేశ్వరం మండల కేంద్రంలో విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు స్వచ్ఛభారత్ కిట్లు పంపిణీ చేశారు. శివకుమార్, రాఘవేందర్, రాజేష్, రవీందర్, శ్రీశైలం, జగన్, ఆంజనేయులు, రాజు, జ్ఞానేశ్వర్ తదితరులున్నారు. కడ్తాలను స్వచ్ఛ మండల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని ఎంపీడీవో సుజాత కోరారు. మైసిగండి మైసమ్మ ఆలయం వద్ద ర్యాలీ నిర్వహించి ఆలయ పరిసరాల్లో ప్లాస్టిక్ కవర్లు, చెత్తను తొలగించి శుభ్రం చేశారు. యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హీరాసింగ్, కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనునాయక్, మాజీ వార్డు సభ్యుడు తులసీరామ్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.



కందుకూరు : కొత్తగూడలో పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు,

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మొయినాబాద్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కె.రామస్వామి కోరారు. బుధవారం అజీజ్‌నగర్‌లో కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. మండల కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవాధ్యక్షుడిగా ప్రభాకర్, అధ్యక్షుడిగా కె.దర్శన్, ఉపాధ్యక్షుడు శ్రీశైలం, కార్యదర్శి రాజు, సహాయ కార్యదర్శి కురుమయ్య, కోశాధికారిగా నాగరాజుతో పాటు పది మంది కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్ తదితరులున్నారు.

దైవ కార్యక్రమాలతో సమాజ శాంతి స్థాపన

కడ్తాల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): యజ్ఞయాగాలు, దైవ కార్యక్రమాలు సమాజ శాంతి స్థాపనకు, మానవాళి సన్మార్గ పురోగమనానికి దోహదపడుతాయని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం గంగాపురం పీఠాధిపతి పరమాత్మానంద గిరి స్వామిజీ పర్యటించారు. నవంబరు 15నుంచి 17వరకు గంగాపురం ఆశ్రమంలో నిర్వహించే శ్రీరుద్రసహిత శతచండీయాగం విజయవంతంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. యాగం కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరించారు. ఆశ్రమంఇన్‌చార్జి వెంకటచరణ్ గురుస్వామి, నాయకులులున్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు బహూకరణ

షాద్‌నగర్ అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని రాంనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాడ్జిలను బహూకరించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ సంకల్ప్ ఆధ్వర్యంలో దాత లక్ష్మీ నారాయణరెడ్డి ఆర్థిక సహకారంతో ఎంఈవో మనోహర్ టై, బెల్ట్, బ్యాడ్జిలను అందజేశారు. జి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పరీక్ష ప్యాడ్లు అందజేత

● **తలకొండపల్లి** : వెల్జాల ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ప్రభాస్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో బుధవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ప్రముఖ సినీనటుడు ప్రభాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో కలిసి నాయకులు పలుచోట్ల మొక్కలు నాటారు. విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అభిమాన సంఘం నాయకులు వారణాసి వెంకటేశ్, శేఖర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రస్ట్ సేవలను విస్తరిస్తాం

● **కడ్తాల్** : జర్పుల రాదాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలను కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు విస్తరిస్తామని మాజీ జడ్పీటీసీ, ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. గానుగుమర్ల తండాలో బుధవారం దశరథ్‌నాయక్ పర్యటించారు. గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన ఆంగోతు చందు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ట్రస్ట్ ద్వారా రూ. 5 వేలు అందజేశారు. పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పిచ్చిమొక్కలను తొలిగించాలి

● **కడ్తాల్** : కడ్తాల గ్రామ పంచాయతీ పరిధిలోని 2,3 వార్డుల్లో ఇళ్ల మధ్యలోని ఖాళీ స్థలాల్లో కంప చెట్లు, చెత్త పేరుకుపోయి కాలనీల వాసులు ఇబ్బందులు పడుతున్నారని, చెట్లు, చెత్తను తొలగించాలని పంచాయతీ కార్యదర్శికి తెలిపినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు తెలిపారు. పిచ్చి చెట్లు, చెత్తను తొలగించాలని బీఆర్ఎస్ యూత్ వింగ్ పట్టణాధ్యక్షుడు కంబాల అంజి తెలిపారు. మంగళవారం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

విద్యా కమిషన్ సభ్యుడిని కలిసిన రవి

● **ఆమనగల్లు** : రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యుడిగా నియమితులైన చారగొండ వెంకటేశ్‌ను బుధవారం ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన దళిత ప్రజాసంఘాల రాష్ట్ర నాయకుడు కంబాలపల్లి రవి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి, పేద విద్యార్థుల ఉన్నతి ప్రభుత్వపరంగా కృషి చేయాలని వెంకటేశ్‌ను కోరినట్లు రవి చెప్పారు.